క్లుప్తంగా

వైద్య విద్యార్థినికి ఆర్థికసాయం



ఆర్థికసాయం అందజేస్తున్న సీఐ

తుంగతుర్తి : మండల పరిధిలోని వెంపటి గ్రామానికి చెందిన వైద్య విద్యార్థిని శిగ గౌతమి ఎంబీబీఎస్ సీటు సాధించింది. కానీ ఎంబీబీఎస్ చదివేందుకు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటుండటంతో తుంగతుర్తి సీఐ శ్రీను నాయక్, సర్కిల్ పరిధిలోని ఎస్‌ఐలు, పోలీస్‌సిబ్బంది శనివారం ఆమెకు రూ.22,000 ఆర్థిక సాయం అందజేశారు. అలాగే తుంగతుర్తికి చెందిన రైతు సేవా సహకార సంఘం సీఈఓ వెంకటేశ్వర్లు రూ.5,000 ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది అశోక్, సతీష్, రవి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌ఐకి సన్మానం

ఆత్మకూర్ (ఎస్) : ఆత్మకూరు (ఎస్) నూతన ఎస్‌ఐ శ్రీకాంత్ గౌడ్‌ను శనివారం పలువురు కాంగ్రెస్ నాయకులు కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకుడు కాకి కృపాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ తంగెళ్ల వీరారెడ్డి, గోపగాని సత్యం, కొప్పుల శేఖర్‌రెడ్డి, ఎస్‌కే కరీం, కొణతం వెంకటరెడ్డి పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక



నూతన కమిటీ సభ్యులు

నాగారం : మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామంలో మాల మహానాడు నూతన కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామశాఖ అధ్యక్షుడిగా జాజుల సమేలు, గౌరవ సలహాదారుడిగా ఎడ్ల బాబు, ఉపాధ్యక్షుడిగా సంగిశెట్టి మదార్, ప్రధాన కార్యదర్శిగా గండమల్ల శాంతయ్య, కార్యదర్శిగా ఉయ్యాల యాకోబు, కోశాధికారిగా ఉయ్యాల కరుణాకర్, కార్యవర్గ సభ్యులుగా మేడే రాజు, ఇయ్యాల భిక్షం, రాములు, కట్ట వెంకన్న, ఎడ్ల శ్రీనులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు గంట లక్ష్మణ్, గంట సందీప్, మద్దెల ప్రభుదాస్, గంట యాకుబ్, వేర్పుల వెంకన్న, చింటూ పాల్గొన్నారు.

కార్తీకమాసం పూజలు



పూజలో పాల్గొన్న భక్తులు

అర్వపల్లి : కార్తీక మాసంను పురస్కరించుకొని శ్రవణ నక్షత్రం సందర్భంగా అర్వపల్లిలోని శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయంలో 27 నక్షత్రాలతో నక్షత్ర నీరాజన కార్యక్రమం జరిపారు. స్వామి వారికి విశేష తులసి అర్చన, సహస్ర నామార్చన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు అర్వపల్లి రాంబాబుఅయ్యంగార్, రామకృష్ణచక్రవర్తి, పవన్‌కుమార్, భక్తులు పాల్గొన్నారు.

అమరవీరులకు నివాళి



ఏపూరులో నివాళులర్పిస్తున్న నాయకులు

ఆత్మకూర్ (ఎస్) : అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని ఏపూరులో శనివారం రాత్రి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కొనుకుంట్ల సైదులు, అరుణోదయ జిల్లా ప్రధాన కార్యదర్శి కంచనపల్లి సైదులు ఏపూరు బస్టాండ్ వద్ద అమరవీరుల స్థూపాలకు పూలమాలలు వేసి, కొవ్వొత్తులతో నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా నాయకుడు జిలేరు, గ్రామ కార్యదర్శి సుదగాని వెంకన్న, ఎర్రయ్య, రమేష్, రవి, శ్రీశైలం, లింగయ్య, ఇబ్రహీం, ముజీబ్‌బాయ్, మల్లారెడ్డి, మసూద్‌రెడ్డి, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రం ప్రారంభం

నూతనకల్: ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పీఏసీఎస్ చైర్మన్ నాగం జయసుధసుధాకర్‌రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని టీక్యాతండాలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని ఆమె కోరారు. కార్యక్రమంలో నాయకులు లావుడ్యా సజ్జనాయక్, నర్సింహ, బద్దం ప్రశాంత్‌రెడ్డి, సీసీ సరస్వతి పాల్గొన్నారు.



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న పీఏసీఎస్ చైర్‌పర్సన్ నాగం జయసుధ

గుంతలమయం.. గుండెల్లో భయం

- మరమ్మతులకు నోచుకోని గ్రామీణ రహదారులు
- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు



వట్టిఖమ్మంపహాడ్ - వాల్యతండా గ్రామాల బీటీ రోడ్డుపై ఏర్పడిన గుంతలు

చివ్వెంల : మండలంలోని పలు గ్రామాల బీటీ రహదారులు గుంతలమయంగా మారి ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. వట్టిఖమ్మంపహాడ్-వాల్యతండా, పాశ్యానాయక్ తండా, పిల్లలజెగ్గ తండా, అక్కలదేవిగూడెం- పాశ్యానాయక్ తండా, బి.చందుపట్ల-తిమ్మాపురం, భీమ్లాతండా-చందుపట్ల, చివ్వెంల-పాండ్యానాయక్ తండా, లక్ష్మణ్‌నాయక్‌తండా-పులితండా గ్రామాల మధ్య బీటీ రహదారులపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. భారీ వాహనాల రాకపోకలు, వర్షాల కారణంగా రోడ్లు అక్కడక్కడ దెబ్బతిని గుంతలు ఏర్పడ్డాయి. రాత్రి వేళలో వాహనదారులు గుంతలు కనిపించక ప్రమాదాలకు గురై గాయాలపాలవుతున్నారు. కొంతమంది రైతులు రోడ్లను తవ్వి పొలాలకు పైపు లైన్లు వేసుకుంటుండడంతో మరింతగా గుంతలు ఏర్పడుతున్నాయి. రోడ్లను తవ్విన వారిపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. రోడ్ల మరమ్మతు కోసం అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడంలేదని ఆయా గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని గ్రామాల రోడ్లకు అక్కడక్కడ మట్టి వేస్తూ మరమ్మతులు అయిపోయినట్లు చేతులు దులుపుకుంటున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. కొన్ని గ్రామాల్లో రహదారులపై ప్రమాదకరంగా ఉన్న మూల మలుపుల వద్ద కనీసం సూచికబోర్డులు కూడా ఏర్పాటు చేయలేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి రోడ్లపై ఏర్పడిన గుంతలకు మరమ్మతులు చేపట్టాలని, మలుపుల వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

రోడ్డు పనులు చేపట్టాలి

మండలంలోని పలు గ్రామాల రహదారులపై గుంతలు ప్రమాదకరంగా ఉన్నాయి. రాత్రి వేళలో గుంతలు కనిపించక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. మూల మలుపుల వద్ద సూచిక బోర్డులు కూడా లేవు. అధికారులు రోడ్లకు మరమ్మతులు చేపట్టాలి. మలుపుల వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి. – గుగులోతు చీనా నాయక్, పిల్లల జెగ్గతండా

ప్రమాదాలు జరుగుతున్నాయి

వట్టిఖమ్మంపహాడ్ గ్రామం నుంచి వాల్యతండా వరకు ఉన్న బీటీ రోడ్డుపై గుంతలు ఏర్పడటంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. అధికారులకు చెప్పినా పట్టించుకోవడంలేదు. ప్రజా ప్రతినిధులు దృష్టి పెట్టి రోడ్డుకు మరమ్మతులు చేయించాలి. వాహదారుల ఇబ్బందులు తొలగించాలి. – నునావత్ రమేష్, వాల్యతండా

దోపిడీని అరికట్టేందుకే విప్లవ పోరాటాలు



సూర్యాపేటలో ర్యాలీలో పాల్గొన్న నాయకులు

భానుపురి : సమాజంలో దోపిడీ, దౌర్జన్యాలను అరికట్టేందుకే విప్లవ పోరాటాలు అని సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు గోకినేపల్లి వెంకటేశ్వర రావు అన్నారు. శనివారం కొత్త బస్టాండ్ నుంచి శంకర్ విలాస్, పాత బస్టాండ్ మీదుగా గాంధీ పార్క్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం గాంధీ పార్కులో అమరవీరుల సంస్మరణ సభను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు కారింగుల వెంకన్న, పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్‌కుమార్, పేర్ల నాగయ్య, మాస్ లైన్ సూర్యాపేట డివిజన్ కార్యదర్శి కొత్తపల్లి రేణుక, గొడ్డలి నరసయ్య, వాస పల్లయ్య, లక్ష్మయ్య, మారసాని చంద్రకళ, సయ్యద్ హుస్సేన్, సయ్యద్, పిడమర్తి లింగయ్య, సురం రేణుక, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్‌పై ఇష్టారీతిన మాట్లాడటం తగదు



సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

- బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వెంకటేశ్వర్లు

సూర్యాపేటటౌన్ : మూసీ పర్యటనలో భాగంగా సంగెం గ్రామంలో సీఎం రేవంత్‌రెడ్డితోపాటు మంత్రులు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రులపై ఇష్టారీతిన మాట్లాడటం తగదని బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు, జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ శనివారం స్థానిక తెలంగాణ తల్లి విగ్రహం వద్ద సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, మాజీ జెడ్పీటీసీ జీడి భిక్షం, పార్టీ పట్టణ అధ్యక్షుడు సవరాల సత్యనారాయణ, నాయకులు నర్సింహారావు, దొంగరి యుగంధర్, బత్తుల రమేష్, ఆకుల లవకుశ, గండూరి కృపాకర్, బత్తుల జాని, ఎస్‌కే.రఫీ, చింతలపాటి మధు, నాగరాజు, సందీప్, శేఖర్, రఫీ, ప్రసాద్ పాల్గొన్నారు.

ఎర్రజెండాకు పూర్వ వైభవం రావడం ఖాయం



మాట్లాడుతున్న మల్లు నాగార్జునరెడ్డి

పెన్‌పహాడ్ : దేశ భవిష్యత్తు కమ్యూనిస్టులపై ఆధారపడి ఉందని, రానున్న రోజుల్లో ఎర్రజెండాకు పూర్వ వైభవం రావడం ఖాయమని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి అన్నారు. శనివారం లింగాల గ్రామంలో జరిగిన సీపీఎం మండల 8వ మహాసభలకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలు పెద్దలకు అనుకూలమైన నిర్ణయాలు చేస్తూ పేదలను విస్మరిస్తున్నారని విమర్శించారు. అనంతరం అమరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, మట్టిపెల్లి సైదులు, చెరుకు ఏకలక్ష్మి, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు దండ వెంకట్‌రెడ్డి, సీపీఎం మండల కమిటీ సభ్యులు గుంజా వెంకటేశ్వర్లు, నెమ్మాది లక్ష్మి, వేల్పుల వెంకన్న, వీరబోయిన రవి, ధనియాకుల శ్రీకాంత్ వర్మ, చినపంగ నర్సయ్య, సీపీఎం మండల కార్యదర్శి రణపంగ కృష్ణ, సీపీఎం పట్టణ కార్యదర్శి వల్లపుదాసు సాయికుమార్, మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

చంద్ర పుల్లారెడ్డి పోరాట మార్గం అనుసరణీయం



భానుపురి : మాట్లాడుతున్న కోటేశ్వరరావు



అర్వపల్లి : కొమ్మాలలో పుల్లారెడ్డి స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

భానుపురి : చంద్ర పుల్లారెడ్డి చూపిన పోరాట మార్గం అనుసరణీయమని అఖిల భారత రైతుకూలీ సంఘం (ఏఐకేఎంఎస్) రాష్ట్ర అధ్యక్షుడు కోటేశ్వర రావు అన్నారు. శనివారం సూర్యాపేటలోని పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో చంద్ర పుల్లారెడ్డి వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థి దశ నుండే పోరాట పటిమను అలవర్చుకున్న పుల్లారెడ్డి.. పీడిత, తాడిత ప్రజల కోసం అహర్నిశలు కృషి చేశారని గుర్తు చేశారు. అమరవీరులు ఇచ్చిన పోరాట స్ఫూర్తితో పెద్ద ఎత్తున సమరశీల ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి డేవిడ్ కుమార్, గంట నాగయ్య, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు పోటు లక్ష్మయ్య, ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కునుకుంట్ల సైదులు, బొడ్డు శంకర్, పీడీఎస్‌యూ రాష్ట్రఉపాధ్యక్షుడు పోలేబోయిన కిరణ్ పాల్గొన్నారు.

అర్వపల్లి : మండల పరిధిలోని కొమ్మాల గ్రామంలో శనివారం ప్రతిఘటన ఉద్యమ నాయకుడు చంద్ర పుల్లారెడ్డి 40వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా పుల్లారెడ్డి స్థూపం వద్ద పార్టీ జెండా ఎగురవేశారు. అనంతరం కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలెబోయిన కిరణ్, పగిడిమర్రి సోమయ్య, ధర్మాజి, వీరభద్రం, ఉపేంద్ర, వెంకటయ్య, లక్ష్మయ్య, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

పేట మార్కెట్‌కు 40 వేల 72 బస్తాల ధాన్యం

భానుపురి : సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ యార్డుకు శనివారం 40 వేల 72 బస్తాల వరి ధాన్యం వచ్చింది. అత్యధికంగా జైశ్రీరామ్ రకం 26,850 బస్తాల ధాన్యాన్ని రైతులు తీసుకొచ్చారు. కాగా తమరేట్లు పెంచాలని డిమాండ్ చేస్తూ హమాలీలు, స్వీపర్లు కాసేపు కాంటాలు వేయలేదు. వెంటనే మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి సంతోష్ కుమార్ అక్కడకు చేరుకొని అదనపు కలెక్టర్ పి.రాంబాబుకు ఫోన్ చేసి హమాలీలతో మాట్లాడించారు. వారం రోజుల్లో కమిటీని సమావేశపరిచి హమాలీల రేట్లు సమీక్షించనున్నట్లు హామీ ఇవ్వడంతో వివాదం సద్దుమణిగి కాంటాలు సజావుగా సాగాయి.

ఎస్సీ, ఎస్టీ కేసుపై విచారణ

మద్దిరాల : చిన్ననెమిలకు చెందిన సుంచు విజయ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుపై శనివారం విచారణ జరిపారు. డీఎస్పీ రవికుమార్ గ్రామాన్ని స్థలాన్ని సందర్శించి కేసుకు సంబంధించి సాక్షులతో మాట్లాడారు.

పశువులకు టీకాలు

అర్వపల్లి : రైతులు తమ పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించాలని మండల పశు వైద్యాధికారి డాక్టర్ బి.అర్జున్ కోరారు. మండల పరిధిలోని సూర్యానాయక్‌తండాలో శనివారం పశు వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా నల్ల, తెల్ల పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు.

గ్రామాల్లో ఓటు హక్కు నమోదు శిబిరాలు



జాజిరెడ్డిగూడెంలో దరఖాస్తులు స్వీకరిస్తున్న బీఎల్‌ఓలు నాగమ్మ, శ్రీదేవి

సూర్యాపేట : 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలని అదనపు కలెక్టర్ రాంబాబు అన్నారు. శనివారం సూర్యాపేట పట్టణంలోని 44 వార్డులో చేపట్టిన ఓటరు నమోదు కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. కొత్త ఓటర్ల నమోదుతోపాటు, ఓటర్ల చిరునామా, ఇంటి పేరు, తదితర సవరణలు చేసుకోవచ్చని తెలిపారు. అనంతరం కౌన్సిలర్ కక్కిరేణి శ్రీనివాస్ మాట్లాడారు. ఆదివారం స్థానిక సిద్ధార్థ స్కూల్‌లో బీఎల్‌ఓలు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వేణుమాధవ్, తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, ఆర్ఐ శ్రీధర్, సీనియర్ అసిస్టెంట్ కపిల్, బీఎల్‌ఓలు పద్మ, శ్యామల, వార్డు ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : 18ఏళ్ల నిండిన యువతి, యువకులు ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు అన్నారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో శనివారం ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా ఓటు హక్కు పొందేవారి నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ శిబిరాలలో ఓటర్లు మార్పులు, చేర్పులు, అభ్యంతరాలకు కూడా దరఖాస్తులు చేసుకోవచ్చని సూచించారు. ఆదివారం కూడా ప్రత్యేక ఓటరు నమోదు శిబిరం కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఎల్‌ఓలు, తదితరులు పాల్గొన్నారు.

పంచారామ క్షేత్రాలకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు



అర్వపల్లి : కరపత్రాలను ఆవిష్కరిస్తున్న డీఎం, అసిస్టెంట్ మేనేజర్, తదితరులు



తిరుమలగిరిలో..

కార్తీక మాసంలో స్పెషల్ బస్సులు

అర్వపల్లి : అరుణాచలం, పంచారామ క్షేత్రాలకు సూర్యాపేట ఆర్టీసీ డిపో నుంచి ప్రత్యేక బస్సులను నడిపిస్తున్నట్లు డిపో మేనేజర్ డి.సురేందర్, అసిస్టెంట్ మేనేజర్ బి.సైదులు తెలిపారు. అరుణాచలం, పంచారామ క్షేత్రాల ప్రత్యేక బస్సుల కరపత్రాలను శనివారం అర్వపల్లిలో ఆవిష్కరించి మాట్లాడారు. కార్తీక మాసం సందర్భంగా ఈ నెల 14, 17, 24 తేదీలలో పంచారామాలకు ప్రత్యేక బస్సులు నడిపిస్తున్నట్లు చెప్పారు. కాగా తుంగతుర్తి, అర్వపల్లి, జాజిరెడ్డిగూడెం, నకిరేకల్ మీదుగా ప్రతిరోజు ఉదయం 9 గంటలకు కొత్తగా బస్సును ప్రారంభించాలని కోరుతూ అర్వపల్లిలో పూలే-అంబేద్కర్ ఆశయ పోరాటసమితి వ్యవస్థాపకుడు ఈదురు వీరపాపయ్య ఆర్టీసీ అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఎస్ఎం ఆర్.వి.సింగ్, డి.ఆర్.కుమార్, డి.జి.రాజులు, పగిడిమర్రి రామ్మూర్తి, శ్రీకాంత్, స్థానికులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : కార్తీక మాసం పర్వ దినాన్ని పురస్కరించుకొని పంచారామం దర్శనం కోసం సూర్యాపేట డిపో నుంచి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తున్నామని డిపో మేనేజర్ సురేందర్ తెలిపారు. శనివారం తిరుమలగిరిలో ఆర్టీసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడారు. ఈ సందర్భంగా కరపత్రాలను ఆవిష్కరించారు. ప్రతి ఆదివారం సూర్యాపేట డిపో నుంచి బస్సు బయల్దేరుతుందని తెలిపారు. సోమవారం ఉదయం నుంచి రాత్రి 12 గంటల వరకు అమరావతి, భీమవరం, పాలకొల్లు, ద్రాక్షారామం, సామర్లకోటలను దర్శనం చేయించుకొని మంగళవారం సూర్యాపేటకు వస్తుందని పేర్కొన్నారు. అలాగే అయ్యప్ప భక్తులకు ప్రత్యేక ప్యాకేజీలతో సూపర్ లగ్జరీ బస్సులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆయన వెంట సీఐ సైదులు, ఆర్‌వీ సింగ్, కుమార్, రజిత, శ్రీనివాస్, యాకూబ్‌రెడ్డి పాల్గొన్నారు.

రక్తదానంతో ఆపదలో ఉన్నవారికి పునర్జన్మ



సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ రవి

ఆత్మకూరు (ఎస్) : రక్తదానం చేయడంతో ఆపదలో ఉన్న వ్యక్తికి పునర్జన్మ ఇచ్చినట్లు అవుతుందని సూర్యాపేట డీఎస్పీ రవి అన్నారు. శనివారం మండల పరిధిలోని గట్టికల్ గ్రామంలో మద్యపాన నిషేధ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గాంధీ జయంతి సందర్భంగా గ్రామంలో మద్యపాన నిషేధం ప్రారంభించి రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచారని చెప్పారు. రాజకీయాలకు అతీతంగా చేపట్టిన ఈ మద్యపాన నిషేధం బాటలో పరిసర ప్రాంత గ్రామాలు నడుస్తున్నాయని అన్నారు. గ్రామానికి చెందిన యువత సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్, చిరంజీవి చారిటబుల్ ట్రస్ట్ నాయకుడు బైరు వెంకన్న గౌడ్, భూపతి రాములు, సంధ్యాల నాగార్జున, మండల జేఏసీ బాధ్యులు దండా వెంకటరెడ్డి, దొంతగాని కరుణాకర్ గౌడ్, గంపల కృపాకర్, గణేష్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

మద్దిరాల : మండల పరిధిలోని గోరెంట్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అంగిరేకుల రామ్మూర్తి మాతృమూర్తి అంగిరేకుల శశిరేఖ కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతి చెందింది. రాష్ట్ర రైతు కమిషన్ సభ్యుడు చెవిటి వెంకన్న యాదవ్ ఆమె మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో ముక్కాల అవిలమల్లు యాదవ్, తాళ్లపెల్లి సురేష్‌గౌడ్, రేట్నేని శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర కుటుంబ సర్వేతో సామాజిక న్యాయం సాధ్యం



తుంగతుర్తి : అన్నారంలో సర్వేను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సామేల్



నూతనకల్‌లో సర్వే ప్రక్రియను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ రాంబాబు

తుంగతుర్తి : సమగ్ర సర్వేతో సామాజిక న్యాయం సాధ్యమవుతుందని ఎమ్మెల్యే సామేల్ అన్నారు. శనివారం అన్నారం గ్రామంలో సమగ్ర కుటుంబ సర్వేను ప్రారంభించి మాట్లాడారు. స్వాతంత్ర్యం వచ్చాక దేశంలోనే మొట్ట మొదటిసారి తెలంగాణ ప్రభుత్వం సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల గణన కార్యక్రమం చేపట్టిందని తెలిపారు. ఈ సర్వేలో 56 అంశాలకు సంబంధించి 75ప్రశ్నలను ఎన్యుమరేటర్లు నమోదు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దయానంద్, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్దన్, చింతకుంట్ల వెంకన్న, అనోక్, ప్రవీణ్‌రెడ్డి, దాయం ఝాన్సీరెడ్డి, కొండ రాజు, పంచాయతీ కార్యదర్శి రమేష్, అంగన్వాడీ టీచర్లు మాధవి, మంగమ్మ, ఉమ, కళమ్మ, భాగ్యమ్మ, ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు.

సర్వేను ప్రారంభించిన మున్సిపల్ చైర్‌పర్సన్

సూర్యాపేట : సూర్యాపేట పట్టణంలోని 9వ వార్డులో సమగ్ర కుటుంబ సర్వేను మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, వార్డు ఆఫీసర్ మధు, సర్వే ఇన్‌చార్జ్ రవి, అంగన్‌వాడీ టీచర్ గుండగాని జానకమ్మ, ప్రభావతి, అనుములపురి పద్మ, ఆర్పీలు విజయరాణి పాల్గొన్నారు.

సమాచారం అందించి సహకరించాలి

సమగ్ర కుటుంబ సర్వేలో ప్రజలు సమాచారం అందించి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ కోరారు. శనివారం పట్టణంలో ఆయన మాట్లాడారు. ప్రజలు ఆధార్, రేషన్ కార్డు జిరాక్స్‌లు అందుబాటులో ఉంచుకొని అధికారులు అడిగే ప్రశ్నలకు సమాధానం అందించాలని కోరారు.

తిరుమలగిరి : సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే శనివారం ప్రారంభమైంది. 5వ వార్డులో కొనసాగుతున్న సర్వేను మున్సిపల్ కమిషనర్ బుచ్చిబాబు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మున్సిపాలిటీ పరిధిలో 51 మంది ఎన్యుమరేటర్లు ఈ సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆయన వెంట అశోక్‌రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

ఎన్యుమరేటర్లకు ప్రజలు సహకరించాలి

నూతనకల్ : ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేలో ప్రజలు ఎన్యుమరేటర్లకు పూర్తిస్థాయిలో సహకరించాలని అదనపు కలెక్టర్ రాంబాబు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఐకేపీ కొనుగోలు కేంద్రాలను, సర్వేను, ఓటరు నమోదు శిబిరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సర్వేకు వచ్చే అధికారులకు ప్రభుత్వం రూపొందించిన విధి విధానాలకు అనుగుణంగా ప్రజలు సమాచారం అందించాలని ఆయన సూచించారు. ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలను పరిశీలించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలని కోరారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలుగకుండా నిర్వాహకులు కాంటాలు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎం. శ్రీనివాసరావు, ఎంపీడీఓ సునీత, ఆర్ఐ హసన్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తప్పులు దొర్లకుండా చూడాలి

అర్వపల్లి : సమగ్ర కుటుంబ సర్వేలో ఎలాంటి తప్పులు దొర్లకుండా ఎన్యుమరేటర్లు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు, ఎంపీడీఓ ఎం.సత్యనారాయణరెడ్డి కోరారు. మండల వ్యాప్తంగా శనివారం ఇంటింటి సర్వేను ప్రారంభించి పరిశీలించారు. అంతకుముందు తహసీల్దార్ కార్యాలయంలో ఎన్యుమరేటర్లకు సర్వే ఫారాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బి.బాలు నాయక్, గిర్దావర్‌లు వెంకట్‌రెడ్డి, ప్రసన్న, సూపర్‌వైజర్‌లు, ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు.

నాగారం : సమగ్ర కుల గణన సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని తహసీల్దార్ బ్రహ్మయ్య అన్నారు. శనివారం నాగారంబంగ్లా గ్రామంలో కుల గణన సర్వేను పరిశీలించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కె.మారయ్య, ఎంఈఓ వాసం ప్రభాకర్, ఎంపీఎస్‌ఓ చింతమల్ల రమేష్, ఎన్యుమరేటర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వివరాలు స్పష్టంగా నమోదు చేయాలి

పెన్‌పహాడ్ : సమగ్ర కుటుంబ సర్వేలో వివరాలు స్పష్టంగా నమోదు చేయాలని మండల ప్రత్యేక అధికారి ప్రసాద్ అన్నారు. శనివారం అన్నారం బ్రిడ్జి గ్రామంలో సర్వేను పరిశీలించారు. తహసీల్దార్ కార్యాలయంలో ఎన్యుమరేటర్లకు, సూపర్‌వైజర్లకు సర్వేకు సంబంధించిన మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లాలు, ఎంపీఓ సంజీవయ్య, ఎంఈఓ నకిరేకంటి రవి, ఏపీఎం అజయ్ నాయక్, ఏపీఓ రవి, ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆత్మకూరు (ఎస్) : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన సర్వే శనివారం మండల వ్యాప్తంగా ప్రారంభమైంది. ఎన్యుమరేటర్లు ఇంటింటికీ తిరిగి వివరాలు సేకరిస్తున్నారు. మండల కేంద్రంలో చేపట్టిన కుల గణన సర్వేను తహసీల్దార్ వినోద్ కుమార్, ఎంపీడీఓ హసీం, సూపర్వైజర్లు పరిశీలించారు.

మద్దిరాల : సమగ్ర కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని తహసీల్దార్ అమీన్‌సింగ్ అన్నారు. శనివారం సర్వేకు చెందిన పత్రాలను ఎన్యుమరేట్లకు అందజేశారు. అనంతరం గ్రామంలో నిర్వహిెంచే సర్వేలో పాల్గొని ప్రజల నుంచి వివరాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సత్యనారాయణరెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ అఖిల్, ఆయా శాఖల అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చివ్వెంల : గ్రామాల్లో సమగ్ర సర్వేను పారదర్శంగా నిర్వహించాలని సూర్యాపేట ఆర్డీఓ వేణుమాధవ్ అన్నారు. శనివారం మండల పరిధిలోని పలు గ్రామాల్లో నిర్వహిస్తున్న సమగ్ర సర్వేను పరిశీలించి మాట్లాడారు. కార్యక్రమంలో తహసీల్దార్ క్రిష్ణయ్య, ఎంపీడీఓ సంతోష్ కుమార్ పాల్గొన్నారు.



సూర్యాపేట : సర్వేను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ, కమిషనర్ శ్రీనివాస్



తిరుమలగిరి : మాలిపురంలో సర్వేను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ బుచ్చిబాబు



చివ్వెంలలో సమగ్ర సర్వేను పరిశీలిస్తున్న సూర్యాపేట ఆర్డీఓ వేణుమాధవ్

సర్దార్ పాపన్న విగ్రహ ప్రతిష్ఠాపనకు భూమి పూజ

నాగారం : మండల కేంద్రంలో బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ప్రతిష్ఠకు గౌడ సంఘం నాయకులు శనివారం భూమి పూజ నిర్వహించారు. పూజలు నిర్వహించి ముగ్గు పోశారు. అనంతరం పలువురు గౌడ సంఘం నాయకులు మాట్లాడారు. బహుజనులను ఏకంచేసి రాజ్యమేలిన మహా వీరుడు పాపన్న అని కొనియాడారు. కార్యక్రమంలో బంధారపు వెంకటయ్య, బాలగాని మురళి, అనంతుల వెంకటయ్య, పిచ్చయ్య, మల్లయ్య, యాదగిరి, పాముకుంట్ల అంజయ్య, ఖమ్మంపాటి చంద్రయ్య, అనంతుల లాలు, ముత్తయ్య, బాలగాని నారాయణ, బాలగాని నవీన్ పాల్గొన్నారు.



భూమి పూజ చేస్తున్న గౌడ సంఘం నాయకులు